www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 144 | శనివారం | 22, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ



- డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ
- సమావేశానికి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల

**చెన్నై,మార్చి21(వార్త వేదిక సూర్య):** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం లోని భాజపాకు, పలు రాష్ట్రాల మిగతా 2లో..

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు



- ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్

**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):** బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ మిగతా 2లో..

## రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం



- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మా లక్ష్యం
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి21(వార్త వేదిక సూర్య):** రాజకీయంగా లబ్ధి పొందేందుకు, మిగతా 2లో..

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు
- నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):** మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్లపై గొప్పలు

**గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి**

- బిఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు
- వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్
- దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్ రావు

**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):** వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దుస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధికంగా ఖర్చు చేసిందని అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు



వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని.. వికారబాద్ జిల్లాలో రోడ్లులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్దమని చెప్పి తప్పించుకున్నారు. అంతకు ముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. మిగతా 2లో..

## అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

- మండలి వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన

**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):** 15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ మిగతా 2లో..






## ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

- అగ్నిప్రమాద సమయంలో గుర్తించిన సిబ్బంది
- ఐటి అధికారులకు సమాచారం ఇచ్చి కట్టలు స్వాధీనం
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనపై కొలీజియం విచారణ

**న్యూఢిల్లీ,మార్చి21(వార్త వేదిక సూర్య):** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని మిగతా 2లో..



## తెలంగాణలో వడగళ్ల వానలు


- వాతావరణ కేంద్రం హెచ్చరిక
- పలు జిల్లాల్లో వడగళ్ల వానలు

**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):** తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. మిగతా 2లో..

## తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్!

- సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి

**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది..



మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

- వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్
- ఇంధనశక్తిలో స్వావలంబనకు నిదర్శనమన్న మోడీ

**న్యూఢిల్లీ,మార్చి21(వార్త వేదిక సూర్య):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ



కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న మిగతా 2లో..

## బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు



- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):** బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను మిగతా 2లో..

## రేవంత్ సర్కార్ అబద్ధాల పాలన

- ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్
- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):** రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# పేద ప్రజలకు కల్యాణలక్ష్మి ఒక వరం

## - మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్

**చౌటుప్పల్,మార్చి 21(వార్త వేదిక సూర్య):** మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో శుక్రవారం చౌటుప్పల్ తహసిల్దార్ ఆఫీస్ లో తహసీల్దార్ హరికృష్ణ, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ కళ్యాణ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పబ్బు



రాజు గౌడ్ మాట్లాడుతూ ఆడబిడ్డల కోసం కల్యాణ లక్ష్మి చెక్కులు అంద చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉబ్బు వెంకటయ్య మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ మాజీ కౌన్సిలర్లు బాబా షరీఫ్, బొడిగె బాలకృష్ణ గౌడ్, బండమీది మల్లేష్, సైదులు గౌడ్, శ్రీ సీతారామ దేవస్థానం మాజీ ధర్మకర్త పస్తం గంగా రాములు వీరమల్ల సత్తయ్య గౌడ్ తూర్పాటి మల్లేష్, పాల్గొన్నారు.

# నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ- సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిథ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసం తెలంగాణ నుంచి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీ లకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభి వృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

# రోడ్లపై గొప్పలు

(మొదటి పేజీ తరువాయి)

వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు.

## రాజకీయ లబ్ధికోసమే

# హిందీ వివాదం

(మొదటి పేజీ తరువాయి)

అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొ నారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తు న్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నా యని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతక వైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని అమిత్ షా వెల్లడించారు.

# ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

(మొదటి పేజీ తరువాయి)

కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు- తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాల ని వారు కోరినట్లు- తెలుస్తోంది. జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్నిప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నడదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే ప్రక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు- తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారరం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భాంరతి వ్యక్తం చేశారు.

# బడ్జెట్‌పై చర్చలోపరస్పర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితువు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు. కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

# రేవంత్ సర్కార్ అబద్ధాల పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది.

ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు.

ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు.

ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూముని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు.

హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

# తెలంగాణలో వడగళ్ల వానలు

(మొదటి పేజీ తరువాయి)

రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్దిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్ధ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తున్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడిపిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు.


www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183




## రాజేంద్రనగర్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా బండారి శంకర్



గండిపేట్, (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు.కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కే కృష్ణమాచారి మాజీ కమిటీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్,కే యాదయ్య,అడిగే అర్జున్,భంగి శ్రీను, రఘుగౌడ్‌ల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో శివరాంపల్లికి చెందిన బండారి శంకర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రనగర్‌కు చెందిన ముడుమాల శ్రీకాంత్ ముదిరాజ్,కోశాధికారులుగా పుంజాల శ్రీనివాస్ గౌడ్,వి చందు మీడియా సెల్ కన్వీనర్‌గా బుడిగెల బాబురావులను ఎన్నుకున్నారు.

## బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా నూతన అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన కే.నరేందర్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా (రూరల్)లో బీజేపీ పార్టీ బలోపేతానికి నూతన అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్ కృషి చేస్తారని రంగారెడ్డి జిల్లా ఆ పార్టీ ఉపాధ్యక్షులు కొండకల్ నరేందర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్ ను ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలతో విసిగిపోయారని అన్నారు. ప్రజల్లో చైతన్యం మొదలైందని, ప్రజలు బీజేపీ వైపు




చూస్తున్నారని అన్నారు. రాజభూపాల్ గౌడ్ సారథ్యంలో జిల్లాలో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సి.బీరప్ప, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే సిద్ధప్ప, భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవి కాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కందుల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జి వినోద్, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బీ శివ కుమార్, మున్సిపాలిటీ కార్యదర్శి ఈ నర్సింగరావు, డి రాజేష్, మధు ఓర్స్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్.వో.సి మంజూరు పత్రాన్ని అందజేత

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్ బి నగర్,మార్చి 21(వార్త వేదిక సూర్య): ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని చైతన్యపురి డివిజన్ గణేష్ పురి కాలనీ కి చెందిన గౌరవ్ గౌడ్(24) గత కొన్ని రోజులుగా వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత జననేత పేదల పెన్నిధి దేవిరెడ్డి సుదీర్ రెడ్డికి




వెన్నెముక సమస్యను విన్నవించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వారి కుటుంబసభ్యులకు ఎల్.ఓ.సీ(లెటర్ ఆఫ్ క్రెడిట్) క్రింద 2,00,000(రెండు లక్షల రూపాయలు)మంజూరు చేయించన. పత్రాన్ని సుదీర్ రెడ్డి చేతులమీదుగా శుక్రవారం బాధితుని తల్లి సంధ్యకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారస నాయకులు చంద్రశేఖర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లు వేసి రైతులను నష్టం కలిగిస్తున్నారని ఎమ్మార్వోకు ఫిర్యాదు





గండిపేట్(వార్త వేదిక సూర్య): కొందరు తమ సొంత ప్రయోజనాలకు పాల్పడుతుండ డంతో అభంశుభం ఎరుగని రైతులు తీవ్ర నష్టాకు గురవుతున్నామని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామస్తులు వాపోతున్నారు. వట్టినాగులపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 392లో వడ్డె సత్యనారాయణ తన సొంత ప్రయోజనం కోసం బోరు వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్ముకుంటున్నాడన్నారు. దీంతో స్థానికంగా వరి పంట వేసుకున్న 15 మంది రైతులు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. బోర్లల్లో నీరు రాక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. నీరు తక్కువగా వస్తున్నాన్నారు. వెంటనే వడ్డె సత్యనారాయణపై చర్యలు తీసుకోవాలని గండిపేట మండల ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశామన్నారు. సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.విఠల్, ఎన్.గిరి, నర్సింగ్, వెంకటేష్, రాజు, గండయ్య, రఘు తదితరులున్నారు.

# కాలేజి భవనాల నిధులకై సీఎం రేవంత్ రెడ్డికి ఎం.ఎల్.ఏ. పద్మారావు వినతి

### - సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి



సికింద్రాబాద్ మార్చి 21(వార్త వేదిక సూర్య): సితాఫలమండీ లోని నిర్మిస్తున్న ప్రభుత్వ స్కూల్, కాలేజీ ల కొత్త భవనాల నిర్మాణం పనులకు నిధులను మంజూరు చేసి పనులు చురుకుగా సాగేలా సహకరించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో సీ.ఎం. రేవంత్ రెడ్డిని పద్మారావు గౌడ్ కలిసి ఓ వినతి పత్రాన్ని అందచేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు చిర కాల స్వప్నంగా నిలిచిన జూనియర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటును తన ప్రత్యేక విజ్ఞప్తి మేరకు గత ప్రభుత్వం చేపట్టి సితాఫలమండీ ప్రభుత్వ స్కూల్ ప్రాంగణంలోనే జూనియర్, డిగ్రీ కాలేజీలను నెలకొల్పినట్లు పద్మారావు గౌడ్ వివరించారు. అనంతరం తన అభ్యర్థనకు అనుగుణంగా స్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ కొత్త భవనాల నిర్మాణానికి అనుమతించి రూ.29.75 కోట్ల నిధులను అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్.డీ.ఎఫ్. నుంచి జూనియర్ కాలేజి కి రూ.6.30 కోట్లు, డిగ్రీ కాలీజికి రూ.9 కోట్లు, హై స్కూల్/ప్రైమరీ స్కూల్ కు రూ.14.45 కోట్లు చొప్పున అప్పట్లో రూ.29.75 కోట్లు ఖర్చుకు 2022 సంవత్సరంలో జీ.వో నెంబరు 226 ద్వారా ఆమోదం లభించిందని తెలిపారు. దాంతో కొత్త భవనాల నిర్మాణం పనులను ప్రారంభించామన్నారు. అయితే పనులు ప్రారంభించినప్పటికీ నిధులను మంజూరు చేయక పోవడంతో దాదాపు ఏడాదికి పైగా పనులు నిలిచి పోయాయని తెలిపారు. నిధులు సమకూర్చి పనులు వెంటనే పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సి.ఎం. రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, వెంటనే నిధులను కేటాయించేందుకు హామీ ఇచ్చారని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### - ఏఐటీయూసీ నాయకులు వనంపల్లి జైపాల్ రెడ్డి



గండిపేట్, (వార్త వేదిక సూర్య): మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ చౌరస్తాలో కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖను సీఎం ఆధీనంలో ఉంచుకున్నారని సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. సీఎం కార్మికుల కనీస వేతనాలపై మాట్లాడక పోవడం బాధాకరమన్నారు వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ధర్నా చేయనున్నట్లు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, నరసింహ, రమేష్, ఇందిరమ్మ, శాంతమ్మ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాదానం ఎంతో గొప్పది

### - చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి

### విద్యార్థులను భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యం




మొయినాబాద్ మార్చి 21 (వార్తా వేదిక సూర్య): విద్యాదానం అన్ని దానాల్లోకంటే ఎంతో గొప్పదని సమాజానికి భావితరాలకు విద్యార్థులను అందించడమే తమ విద్యా సంస్థల ముఖ్య లక్ష్యమని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్లో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులను సమాజానికి భావితరాలకు అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. నగర శివారులో హిమాయత్నగర్లో యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

భారత ప్రభుత్వ విద్యా మంత్రుత్వ శాఖ ఉన్నత విద్య శాఖ వారి పూర్తి అనుమతులతో ఈ విశ్వవిద్యాలయాన్ని వరంగల్ నుంచి హైదరాబాద్కు విస్తరించడం జరిగిందని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో విద్యను అందిస్తు ఉన్నత విద్యకు వచ్చే విద్యార్థులు 98 శాతం మార్కులు సాధించిన వారికి తక్కువ ఫీజులు తీసుకోవడం జరుగుతుందన్నారు. జరగనున్న యూనివర్సిటీలో స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ సూర్యనారాయణమూర్తి, ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి ఏనుగుల పెద్దిరెడ్డి తదితరులు రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్‌రంగం, రిజిస్ట్రార్ రవీందర్, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

### పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల



గండిపేట్, (వార్త వేదిక సూర్య):

ప్రజల సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ పూనుకొని పనిచేస్తుందని పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ మార్నింగ్ వాక్ శుక్రవారం పుప్పాలగూడ శ్రీ లక్ష్మినరసింహ స్వామినగర్ వీధులలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అందులో భాగంగా జనావాసాల మధ్యలో ఈ.ఐ.పీ.ఎల్ రెడీ మిక్స్ ప్లాంట్ నడుపుతున్న కారణంగా దుమ్ము, ధూళి, శబ్ద, వాయు కాలుశ్యాలతో చిన్నా పెద్దలు అనారోగ్యపాలవడం, నిద్ర లేమితో బాధపడుతూ ఈ సమస్యల గురించి పలుమార్లు స్థానిక నాయకులకు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ స్పందన లేదని వాపోయారు. రెడీ మిక్స్ ప్లాంట్ లేబర్ క్యాంప్ గుడిసెలు వేసిన కారణంగా పుప్పాలగూడ గ్రామ స్మశాన వాటికకు పాత కాలం నుండి ఉన్న బండ్ల బాట కబ్జాకు గురి కావడం, స్వచ్ఛత పాటించక పోవడం, రాత్రి పూట అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోయారు. షేక్పేట్ నుంచి ఓ.ఆర్.ఆర్ సర్వీస్ రోడ్డు వరకు చేపట్టవలసిన రేడియేల్ రోడ్ (నెంబర్ 5) అసంపూర్తిగా ఉన్న కారణంగా మణికొండ ప్రజానీకం తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్నారని కావున హెచ్.ఎం.డి.ఏ అధికారులు ఈ రోడ్డు పనిని త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలనీకి మంచినీరు నిర్ణీత సమయంలో రాకుండా, వచ్చినా అరగంట నుంచి 45 నిమిషాలు రావడం వలన సరిపోవడం లేదని తెలియపరచారు. ఇక్కడ దాదాపు 70 నుంచి 80 వీధి కుక్కల కారణంగా పిల్లలు పెద్దళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మున్సిపాలిటీ వారు సత్వరమే స్పందించి వీధి శునకాలకు షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేయాలని కోరారన్నారు. రహదారులకు మున్సిపాలిటీ ప్యాచ్ వర్క్ చేయించని కారణంగా స్థానికులే ప్యాచ్ వర్క్ చేసినట్టు తెలిపారు. ఇక రోడ్డు లెవెల్ పాటించని కారణంగా వర్షాకాలంలో కొన్ని చోట్ల మోకాళ్ళ లోతు నీళ్లు నిలుస్తున్నవని చెప్పారు. మున్సిపాలిటీ వారు రోడ్ల శుభ్రం చేసే కార్యక్రమం నెలకి మూడు లేక నాలుగు సార్లు మాత్రమే చేస్తున్నారని స్థానికులు తెలియ చేసినట్లు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, హైదరాబాద్ వాటర్ వర్క్స్, హెచ్.ఎం.డి.ఏ, మణికొండ మున్సిపాలిటీ అధికారులందరిపై సమస్యలకు పరిష్కార దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాధ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, దిలీప్, కిరణ్ యాలాల, భాను చందర్, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్, మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి



గండిపేట్, (వార్త వేదిక సూర్య): ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి దోహదపడతాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. పవిత్ర ఉమ్రా క్షేత్రంనకు మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ అజీమ్ నాయకత్వంలో వెళ్లి వచ్చిన షేక్ అరిఫ్ మొహమ్మద్, మొహమ్మద్ అస్సీమ్‌ల ఆధ్వర్యంలో మణికొండ పరిధి నెక్నంపూర్ పాయినేర్ ఎస్టేట్‌లోని మస్జీద్ ప్రక్కన ఏం.కే టవర్స్‌లో గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందును నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇఫ్తార్ ఇందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పరమత సహనం ఇతర మతాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో స్థానికులు కలీం, అరీఫ్ శా మొహిద్దీన్, అజిముద్దీన్ బైగ్, ఫారతుల్ల బైగ్‌లతో పాటు అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, డాక్టర్ కీర్తి లతా గౌడ్ , బొమ్ము ఉపేందర్నాధ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, రామసుబ్బా రెడ్డి,దిలీప్, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, మల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్, మహేందర్, కృపాకర్, యాలాల బెన్నీ, దీపక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సమస్యకు పరిష్కారం చూపాలి

### అధికారులను కోరిన స్థానికులు

గండిపేట్, (వార్త వేదిక సూర్య): మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని 18వ డివిజన్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని పరిష్కరించాలని స్థానిక నాయకులు జలమండలి అధికారులను కోరారు. ఈ మేరకు 6 నుంచి 8 ఇంచిల పైప్ లైన్‌ను వేసి నీటి సదుపాయాన్ని మరింత పెంపొందించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా మంచినీటితో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా నీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాను చందర్, హుస్సేన్, దీపక్ సింగ్, భరత్, దిపక్, సంగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాట్యమండలి ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి



**మోత్కూరు మార్చి 21 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే ప్రజా చైతన్య యాత్ర ఈనెల 22న మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలోకి ప్రవేశిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు మండల కమిటీ సభ్యులు కురుమేటి యాదయ్య లు తెలిపారు. శుక్రవారం నాడు పాటిమట్ల గ్రామంలో సిపిఎం గ్రామశాఖ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కళ ..కళ కోసం కాదు.. కళ ప్రగతి కోసం ప్రజా మార్పు కోసం అనునిత్యం ప్రజలను చైతన్యం పరుస్తూ పాలకవర్గాలకు పాట"నే ఆయుధంగా ముందుకు సాగుతుందని అన్నారు. ద

ప్రజలలో ఆత్మవిశ్వాసాలను ,సామాజిక సమానధులను రూపుమాపుతూ ప్రతి నిత్యం పాటే ప్రజల గొంతుకతో సాగు తుందన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవ చేసే ప్రజా నాయకులను ఎన్నుకోవాలని, ధన బలంతో ఓట్లను కొనుగోలు చేసి గెలిచిన తర్వాత ప్రజలను దోచుకుని స్వార్థపరులను ఓడించేందుకు గ్రామీణ ప్రజలను చైతన్యం చేసేందుకే ఈ యాత్ర జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారన్నారు. పాటిమాట్ల గ్రామంలో జరిగే ఈ చైతన్య యాత్రకు రాజకీయ పార్టీల అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, దొండ నాగరాజు, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య, అన్నవరం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు బిక్కేరు బ్రిడ్జిని వెడల్పు చేయాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్



**మోత్కూరు మార్చి 21 (వార్త వేదిక సూర్య):** సింగిల్‌గా ఉన్న మోత్కూరు బిక్కేరు బ్రిడ్జిని రెండు వరుసలుగా వెడల్పు చేయాలని సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరు బాటలో భాగంగా మోత్కూరు బిక్కేరు బ్రిడ్జిని సిపిఎం పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ దాదాపు 40ఏళ్ల క్రిందట న నాటి హోం మంత్రి మాధవరెడ్డి, రాజ్యసభ సభ్యులు కల్వల ప్రభాకర్ రావు, శాసనసభ్యులు గుర్రం యాదగిరి రెడ్డి బిక్కేరు వాగుపై వంతెన నిర్మించారని...నాటి వంతెన కాలగుణంగా వంతెన పై వాహనాల రద్దీ పెరగడంతో వంతెన శిధిలవస్థకు చేరుకొని తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జి సింగిల్‌గా ఉండడం వల్ల రెండు వాహనాలు ఎదురేదురుగా వస్తే అక్కడి నుంచి బయటికి వెళ్లాలంటే వాహనదారులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ బిక్కేరు బ్రిడ్జి వరంగల్ జిల్లాకు, పుణ్యక్షేత్రమైన పాలకుర్తి వెళ్లాలంటే సులువైన రహదారి అని , నేటి కాలానుగుణంగా ఈ బ్రిడ్జిని హై. లెవల్ బిడ్జిగా నిర్మించాలని ప్రభుత్వాన్ని యాదగిరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మోత్కూరు పట్టణ నాయకులు కూరపాటి రాములు, మెతుకు అంజయ్య కందుకూరి నరసింహ కూరెళ్ళ నరేష్ ,సావిత్రమ్మ గుండు లక్ష్మి, ఎం.డి తహేర గనగాని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి

**రామన్నపేట, మార్చి 19(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి రైతాంగ



సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో శుక్రవారం రైతు సంఘం సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సంవత్సరం క్రితం రాష్ట్రంలో అధికారం కు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చిందని రైతాంగ హామీల నెరవేర్చడంలో చొరవ చూపాలని అన్నారు. 42 లక్షల మంది రైతులకు కేవలం 25 లక్షల మంది రైతులకు31వేల కోట్లకు గాను 21వేల కోట్లు చెలించగా ఇంకా 17 లక్షల మంది రైతులకు 10 వేల కోట్లు ఋణమాఫీ కాలేదని అన్నారు. రైతులు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు భరోసా 15వేల రూ. ప్రకటించి దానిని 12 వేలకు కుదించి పూర్తిస్థాయిలో అందివ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికీ మూడు ఎకరాల వరకు కూడా పడలేదని భరోసా ఇవ్వాలని అన్నారు. బోనస్ 500రూ పూర్తి స్థాయిలో చెల్లించలేదని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. రైతు బీమా 59 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. కరువు తాండవించడంతో వరి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి ఆందోళన చెందుతున్నారని పంట నష్టపరిహారాన్ని అంచనా వేయలేదు, నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల పరిహారం అందివ్వాలన్నారు. ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలకు నీరందక భూగర్భ జలాలు అడిగింటాయని దీని మూలంగానే పంటలు ఎండిపోయాయని వెంటనే ఈ రెండు కాలువలను పూర్తి చేసి చెరువులు కుంటలు నింపి నీరందివ్వాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్,రాపోలు ప్రభాకర్, బలుగూరి ఉపేందర్, మాజీ చైర్మన్లు దోమలపల్లి నర్సింహా సిల్వరు సత్తయ్య, దాడి మల్లారెడ్డి,ఏళ్ల రుక్మారెడ్డి, దాడి సుభాష్ రెడ్డి, మోటే మల్లేశం, బల్గురి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లి గ్రామ వాసి జలంధర్‌కు ఓయూ డాక్టరేట్

## ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు డిపార్ట్మెంట్ నుండీ డాక్టరేట్ ప్రధానం





**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండలం, కాటేపల్లి గ్రామంలోని పచ్చిమట్ల సత్తయ్య-చంద్రకళ కుమారుడు పచ్చిమట్ల జలంధర్ కు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు డిపార్ట్మెంట్ డాక్టరేట్ ప్రధానం చేశారు. జలంధర్ ప్రాథమిక విద్యాభ్యాసం కాటేపల్లి ప్రభుత్వ పాఠశాలలో, ఉన్నత విద్య మానస విద్యా మందిర్ ముత్తిరెడ్డిగూడెంలో చదివారు. ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల భువనగిరిలో పూర్తి చేశారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్నప్పుడు జలంధర్ తన పాట మాటతో ఉద్యమంలో భాగస్వామ్యమై అదే ఆకాంక్షతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్ కామ్ చేయడం కోసం అడుగుపెట్టాడు. ఆ సమయంలో పూర్తిగా ఉద్యమంలో పాల్గొంటూనే ఎంకం, బిఈడి పూర్తి చేశాడు.

ఆ తర్వాత సాహిత్యం మీద మక్కువతో ఎంఏ తెలుగు ఆర్ట్స్ కళాశాలలో చేశాడు. నెట్, జే అర్ ఎఫ్ పీజీ ద్వితీయ సంవత్సరం లోనే ఉత్తీర్ణులై జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కు ఎంపికయ్యారు. అదే యూనివర్సిటీలో ఆచార్య సూర్య ధనుంజయ్( వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్) పర్యవేక్షణలో "జూకంటి జగన్నాథం సాహిత్యం - పరిశీలన" అనే అంశం పై పరిశోధన చేశారు.

ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ ,ఆచార్య సూర్యా ధనుంజయ్, ఆచార్య చింతకింది కాశీం( ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్), ఆచార్య ఏ. విజయలక్ష్మి,ఆచార్య రఘు మరియు రీసెర్చ్ స్కాలర్స్ పీజీ విద్యార్థులు జలంధర్ నీ అభినందించారు. కాటేపల్లి గ్రామం నుండి పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందిన మొదటి విద్యార్థి జలంధర్ అయినందుకు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాబోయే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కర్తలు సైనికుల్లా పని చేయాలి

## - యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్

**మోత్కూరు, మార్చి 21 ( వార్త వేదిక సూర్య):** రానున్న ఏ ఎన్నికలు వచ్చినా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ నిర్ణయించిన అభ్యర్థికే సైనికుల పనిచేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యాదాద్రి మంగ ప్రవీణ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ సూచించారు. శుక్రవారం నాడు మోత్కూరులో జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో, యూత్ కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు లభిస్తాయని ఎవరు ఆందోళన చెందవల్సిన అవసరం లేదన్నారు. ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఆన్‌లైన్‌లో గెలుపొందిన ఎరసానపల్లి సందీప్ ను అభినందించారు. అనంతరం తొలిసారిగా మోత్కూరుకి వచ్చిన జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ కు మోత్కూరు యూత్ కాంగ్రెస్ నాయకులు వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్, ఎన్.ఎస్ .యు.ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, నిమ్మల రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు .








# ప్రశాంతంగా ప్రారంభమైన 10వ తరగతి వార్షిక పరీక్షలు

**వలిగొండ మార్చి 21 (వార్తా వేదిక సూర్య):** మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, గాయత్రి పాఠశాలలో, పవిత్రాత్మ పాఠశాలల్లో 10 వ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా 3 కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 3 కేంద్రాలలో 545 మంది విద్యార్థులకు గాను 544 మంది విద్యార్థులు పరిక్షలు రాయగా ఒకరు గైరాజర్ అయినట్లు మండల విద్యాధికారి భాస్కర్ తెలిపారు.

# పివైఎల్ నాయకుల అక్రమ అరెస్ట్

**భూదాన్‌పోచంపల్లి, మార్చి 21 (వార్త వేదిక సూర్య):** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ ముట్టడికి తరలి వెళుతున్న ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) జిల్లా కోశాధికారి పగడాల శివ,మండల




నాయకులు పోతగల నరసింహలను శుక్రవారం అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్ట్ చేయడం హేయా మైన చర్యని, కాంగ్రెస్ పార్టీ చేతకానితనానికి నిదర్శనమని నాయకులు పగడాల శివ అన్నారు . పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌ను స్కాలర్షిప్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మధుసూదన్‌ను పరామర్శించిన బా.జ.పా.నాయకులు

**మోత్కూరు(వార్త వేదిక సూర్య):** బా.జ.పా.మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవి , సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మధుసూదన్ ను పరామర్శించి , కుటుంబ సభ్యులను మనోధైర్యం కల్పించారు.ఈకార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ కో.కన్వీనర్ కురాకుల వెంకన్న , మోత్కూరు మాజీ మండల అధ్యక్షుడు ధీటి సందీప్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము, నాగరాజు, మహేష్, గణేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183







## కామ్రేడ్ దొంతి జోగి రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

**- జిల్లా కార్యదర్శి గోధా శ్రీరాములు**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** కామ్రేడ్ జోగి రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని భారత కమ్యునిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. మోటకొండూరు మండలంలోని తెర్యాల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నేత దొంతి జోగి రెడ్డి ఇటీవలి అనారోగ్యంతో మరణించారు .వారి సంతాప సభ స్వగ్రామం తెర్యల గ్రామంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ దొంతి జోగి రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు.గ్రామంలో సిలింగ్ భూములు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుంది అని అన్నారు.గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి గ్రామ ప్రజల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.నిస్వార్థ రాజకీయ నాయకుడు , రామన్నపేట మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి శిష్యుడిగా దొంతి జోగి రెడ్డి కి పేరుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, శనిగల బాగ్యమ్మ, ఎండీ శంశుద్ధిన్,జైపాల్ రెడ్డి,దొంతి కమలాకర్ రెడ్డి,పల్లేపాటి శంకరయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన పంజాల రాములుగౌడ్ అనారోగ్యంతో శుక్రవారం నాడు మరణించారు. నిరుపేద కుటుంభమైన ఆయన అకాల మృతి పట్ల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాములు



మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు 2000/ రూ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నాయకులు, గుండగోని రామచంద్రు గౌడ్, రాచకొండ బాలరాజు గౌడ్, బుర్ర యాదయ్య,బీసు యాదగిరి, కారుపోతుల శ్రీనివాస్ , బొడిగే రమేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ , కారుపోతుల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు ప్రారంభం

**మోత్కూరు: మార్చి 21( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల వ్యాప్తంగా శుక్రవారం నాడు పదోతరగతి పరీక్షలు ప్రారంభమైయ్యాయి. మండల వ్యాప్తంగా 3 సెంటర్లు ఏర్పాటు చేయగా పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 183 మందికి 183 సెక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాలలో 230 మందికి 230 మంది మండలంలోని దాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 55 మంది 55 మంది హాజరైనట్లు ఎం.ఈ.ఓ.తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం త్రాగు నీరు, లైట్లు, వైద్య శిబిరం వంటి వసతులు ఉంచామని, మొత్తం 468 మంది విద్యార్థులకు గాను 468 మంది విద్యార్థులు ( 100% ) హాజరైయ్యారని ఎం. ఈ.ఓ తెలిపారు.



## ధోపోత్సవంతో శ్రీ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాలు ముగింపు

**మోత్కూరు: మార్చి 21 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13 నుండి మొదలై భక్తుల మధ్య వైభవంగా నేటి ధోపోత్సవం కార్యక్రమంతో ముగిసాయి. ధోపోత్సవం సందర్భంగా



చివరి రోజైన నేడు రామలింగేశ్వర స్వామి పల్లకినీ మోస్తూ భక్తులు దేవుని కృపకు పాత్రులయ్యారు. ఇది బ్రహ్మోత్సవాలను అర్చకులు పారునంది లక్ష్మణ్ మూర్తి , రామలింగం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారని ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు.ఈ బ్రహ్మోత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు సహాయసహకారాలతో పూర్తయ్యాయని వారికి ఆలయ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య, కమిటీ సభ్యులు బయ్యనిరాజు, గుండు శీను నేత, మర్రి ఆనందం, దేవినేని అరవింద రాయుడు, బొల్లేపల్లి సీతయ్య, బైరు యాకయ్య చొల్లేటి సోమేశ్వర్, బుర్ర కృష్ణ, పాలోజు శేఖర్, సంతోష్, బీసు యాదగిరి, జంపాల రాజు, వెంకట్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.





## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**- పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు సూచన**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 21(వార్త వేదిక): శుక్రవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో భువనగిరి పట్టణంలోని గంజ్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించారు. పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించి అన్ని గదులను కలెక్టర్ తిరుగుతూ ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్‌కి పలు సూచనలు ఇచ్చి సజావుగా అన్ని పరీక్షలు జరిగేలా మానిటరింగ్ చేయాలన్నారు.

## రామన్నపేటలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**రామన్నపేట:మార్చి 21(వార్తా వేదిక సూర్య):** ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణ సభబే అని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు మేరకు, తెలంగాణ సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటా నికి పాలాభిషేకం చేసి సంబరాలు చేయడం జరిగింది.



ప్రభుత్వం నిండు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు, వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు నివాళి అర్పిస్తూ,మందకృష్ణ మాదిగ పోరాట పటిమను ధీరత్వాన్ని, కీర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర అణగారిన వర్గాల ఆశాజ్యోతి,వికలాంగుల భగవంతుడు, సబ్బండ వర్గాల ఆత్మబంధువు, మాదిగల మహాత్ముడు,అభినవ అంబేద్కర్ ,మాదిగ రిజర్వేషన్ పోరాట

ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నకిరేకల్ ఇంచార్జి మేడి శంకర్, సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, మండల ఇంచార్జి నల్లస్వామి, మండల అధ్య క్షులు నోముల చిరంజీవి, సినియర్ నాయకులు మంటి లింగ స్వామి, నోముల శంకర్, బొడ్డు శ్రీకాంత్, గాదె ఐలయ్య, మేడి శంకరయ్య, గాదె ఎల్లయ్య, కర్రె శ్రీను , కిష్టయ్య గ్యార, నోముల కృష్ణ, కే నర్సింహ, కే ఎల్లేష్, పుట్టల నర్సింహా, ఎన్ సంపత్, నోముల కృష్ణ, మేడి రవీందర్, రమేష్,గురుకు సైదులు పాల్గొనటం జరిగింది.

## ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్

**నల్లగొండ/వార్తా వేధిక సూర్య:** అసెంబ్లీలో ఎన్నికల్లో భాగంగా రేవంత్ రెడ్డి బీసీ డెక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ తెలుగు ముదిరాజ్ మత్స్యకారు సంక్షేమ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తానని హామీ ఇచ్చి 2025-2026 సంవత్సరం బడ్జెట్ సమావేశాల్లో తెలుగు ముదిరాజ్ మత్స్యకారులకు బడ్జెట్ కేటాయించకుండా మొండి చెయ్యి చూపించండి. రాష్ట్రంలో 60 లక్షల మంది తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల అంశాలపై నీళ్లు చెల్లింది

ఇస్తానన్నవి హామీలను మరచిపోయింది అసెంబ్లీ సమావేశాలలో. బీసీ డీ నుండి. బీసీ ఏ కు మార్చాలని కనీసం చర్చ కూడా రావడం లేదు2024-2025 సంవత్సరం ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో 90 కోట్ల చేప పిల్లలు ఇస్తామని 50, 40 కోట్లు నాణ్యమైన చేప పిల్లలు ఇస్తామని 19 కోట్ల చేప పిల్లలు మాత్రమే ఇవ్వడం జరిగింది కొన్ని జిల్లాల్లో అవి కూడా ఇవ్వలేదు

తెలుగు ముదిరాజ్ మత్స్యకారులను మోసం చేసింది మత్స్యకారుల సంఘం కోసం కొత్త స్కీములు తీసుకురావాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు

మత్స్యశాఖ కార్మికులను మర్చిపోయిన ప్రభుత్వానికి కనువిప్పు చూపే సమయం దగ్గరలోనే మంత్రి పదవి ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదుఎమ్మెల్సీ పదవులో మొండి చేయి రాష్ట్ర నామినేటెడ్ చైర్మన్ పదవులల్లో కూడా ముదిరాజులకు అవకాశం కల్పించడం లేదు ముదిరాజు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఇప్పటివరకు నిధులు కేటాయించలేదు ముదిరాజ్ ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సీట్లు సంపాదించుకుంది గాని ముదిరాజులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ పార్టీకి ఈరోజు దీనికి




నిరసనగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిద్ధంగా ఉన్న నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కంప సాగర్ ముదిరాజ్ ,పడిశన బోయిన యాదగిరి,

జిట్టబోయిన నాగరాజు ,ఆర్ఎస్ఎస్ సైదయ్య, పీ శ్రీను ముదిరాజ్ ఉదయం 8. 00 గంటలకు తన నివాసం దగ్గర ముందస్తు అరెస్టు చేసి త్రిపురారం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది .



## ఆక్రమణకు గురైన నాలాను పునరిద్ధరించేందుకు చర్యలు

**- తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్**

**మొయినాబాద్ మార్చ్ 21 (వార్త వేదిక సూర్య):** సురంగల్ గ్రామ శివారులో గల వరద కాల్వను పూడ్చి ప్రక్కనే ఉన్న వెంచర్‌లో కలిపినట్టు తేదవడంతో తహసీల్దార్ గౌతమ్ కుమార్ సిబ్బందితో అట్టి స్థలాన్ని పరిశీలించి మండల సర్వేయర్ చేత సర్వే నిర్వహించారు. సురంగల్ సర్వే నెం.33, నజీబ్ నగర్ సర్వే నెం 74 మరియు కనకమామిడి సర్వే నెం 104 మూడు గ్రామాల మధ్య గల సహజ సిద్దమైన నాలా అక్రమణకు గురైనట్టు అధికారులు గుర్తించారు.మండలంలో ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కబ్జాకు గురైన నాలా/వరద కాల్వను వెంటనే పునరుద్దరిస్తామని బాద్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట మండల గిర్దవర్ రాజేష్, సర్వేయర్ జలజ, చైన్ మెన్ అమర్ తదితరులు ఉన్నారు.



## బీబీనగర్ మండల తహశీల్దార్ సస్పెండ్

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 21(వార్త వేదిక):** బీబీనగర్ తహశీల్దార్ శ్రీధర్ ను సస్పెండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బీబీనగర్ మండలం, పడమటి సోమారం గ్రామంలో ఫీల్డ్ లో ప్లాట్లు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్ డేటా కరెక్షన్ ద్వారా పాసుబుక్స్ జనరేషన్‌కు చేసినందుకు తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. రెవెన్యూ అధికారులు తప్పిదాలు చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎండుతున్న వరి పంటలు ఆందోళనలో రైతాంగం

**మోత్కూరు, మార్చి 21(వార్త వేదిక సూర్య):** ఈ యాసంగి"కి రైతాంగానికి వరి పంటలకు సరైన నీళ్లు లేక రాష్ట్రంలో వందల ఎకరాలు వరి చెనులు ఎండిపోతున్నాయి. అందులో భాగంగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అరేగూడెం గ్రామంలో సాగునీరు లేక ఎండిపోతున్న పొలాలలో ఓ రైతు బర్రెలు మేపుతున్న చిత్రం "వార్త వేదిక సూర్య" కెమెరా"కు చిక్కింది.

## జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి మార్చి 21 ( వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని చేనేత టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా చేనేత జోలి శాఖ ఏడి శ్రీనివాస్ కు శుక్రవారం టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్ శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, టై అండ్ డై అసోసియేషన్ నాయకులు ముస్కూరి నరసింహ, కుడికాల రామ్ నరసింహ , గుండు శ్రీరాములు, రాపోలు శ్రీనివాస్ , గంజి బాలరాజు, ఎ న్నం శివకుమార్ , సీత దామోదర్, కస్తూరి సుదర్శన్, భారత ఆంజనేయులు , సురపల్లి రాము, మంగళపల్లి రమేష్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు ,గంజి బసవలింగం , బొమ్మ హరి , కటకం శ్యాంసుందర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎల్లంల సంజీవరెడ్డి

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** పవిత్ర రంజాన్ మాసంలో మోటకొండూరు మండలంలోని చాడ గ్రామపంచాయతీ పరిధిలోని మసీదు లో సుమారు 150 మంది ఉపవాసాలు ఉండే ముస్లిం సోదరులకు కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్ల%శీ%ల సంజీవ రెడ్డి ఇప్తార్ విందు ఏర్పాటు చేసి ఇప్తార్ విందు లో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ముస్లిం సోదరులు చాడ మజీదుకు కౌంపాండ్ వాల్ నిర్మాణానికి సహకరించాలని కోరగా తప్పకుండా కౌంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆర్థిక సహయం అందిస్తమని తెలిపారు.గతంలో కూడ అశుర ఖానకు కూడ సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ ,మాజీ ఎంపి పి వీసం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శశిదర్ రెడ్డినేమ్మాని సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ శర్మ,శ్రీనివాస్ రెడ్డి, విఠల్ రెడ్డి, రాంరెడ్డి, ఆకుల శ్రీనివాస్, మహమ్మద్ పాషా,ఇసూబ్,ఆబిద్, ఉస్మాన్, మహమూద్, బురాన్, బషీర్, జాహంగీర్, అన్వర్, సోహేల్, మదర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో 1280 గ్రాముల గంజాయి పట్టివేత

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ఎండు గంజాయిని తరలిస్తున్న వారిని నార్సింగి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంంచి 1280 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం హైదర్షాకోట్ ప్రాంతానికి చెందిన జి.వరణ్‌కుమార్(20), ఎస్ఆర్‌నగర్‌కు చెందిన ఎస్.జయంత్‌కుమార్(25), సన్‌సిటీకి చెందిన బి.శ్రీకాంత్(30) లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి వాసీమ్ పరారీలో ఉన్నాడని తెలిపారు. గంజాయి సేవిస్తున్నారన్న పక్కా సమాచారంతో వారిని తనిఖీ చేయగా 1280 గ్రాముల గంజాయి లభ్యమైందన్నారు. లభ్యమైన గంజాయిని స్వాధీనం చేసుకోని నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారుద.






# ఆశాలకు కనీస వేతనం 26,000 నిర్ణయించాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు నిరసన

**నల్లగొండ టౌన్, మార్చి 21 (వార్తా వేదిక సూర్య):**
కేంద్ర ప్రభుత్వం ఆశాలకు పారితోషికాల స్థానంలో 26 వేల రూపాయలను కనీస వేతనంగా నిర్ణయించాలని, ఆశాలను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు అన్ని



మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు నిరసన కార్యక్రమాల లో భాగంగా నల్లగొండ పట్టణంలోని లైన్ వాడ, మాన్యంచల్క పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు నిరసన వ్యక్తం చేసి మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి కనీస వేతనం 26,000 నిర్ణయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అవుట రవీందర్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్ర సౌజన్య, చింత వజ్రమ్మ, కే సువర్ణ, ఎడవల్లి ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ, రేణుక, జహీదా, శోభారాణి మమత తదితరులు పాల్గొన్నారు.

## ప్లకార్డులతో ఆశావర్కర్ల నిరసన

**నాంపల్లి మార్చి 21 న్యూస్(వార్త వేదిక సూర్యా):**
కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు పారితోషికాల స్థానంలో 26 వేల కనీస వేతనం ఇవ్వాలి, ఆశాలను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)



కేంద్ర కమిటీ పిలుపు మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు ప్లె కార్డులతో నిరసన తెలిపారు. అనంతరం మెడికల్ ఆఫీసర్‌కి వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిఐటియ జిల్లా కమిటీ సభ్యురాలు సిర్ర మమత, యాదమ్మ, అరుణ, సైదమ్మ ,కవిత, సునీత, లలిత, అండాలు, రేణుక, శంకరమ్మ, అంజమ్మ, పద్మ,,తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాల ఏర్పాటు కలేనా..

### ఏండ్లుగా నాంపల్లి విద్యార్థుల నిరీక్షణ

### బిజెవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్.

**నాంపల్లి మార్చి 21 న్యూస్ (వార్త వేదిక సూర్యా):**
పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బి జె వై ఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ డిమండ్ చేసారు. ముఖ్యంగా ఇంటర్మీడిట్ అయిపోయిన తరువాత దూర ప్రాంతాలకు వెళ్ళి ఉన్నత చదువులు చదవలేక చదువు మనాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రతి సంవత్సరం మూడు ఇంటర్ కళాశాలల్లో కలిపి 500 వందల పైచిలుకు విద్యార్థులు ఇంటర్ తర్వాత పట్టణాలకి వెళ్లి చదవలేక కూలీలుగా మరల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన డిగ్రీ కళాశాల మాత్రం ఏర్పాటు చేయలేకపోతు న్నారని మండి పడ్డారు. తక్షణమే స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు చొరవ తీసుకుని పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు



చేసి నాంపల్లి మండల విద్యార్థుల బంగారు భవిష్యత్ కు తోడ్పాటు చేయాలని బి జె వై ఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. లేని యెడల రానున్న రోజులలో విద్యార్థులతో కలిసి బి జె వై ఎం ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చూడతమని హెచ్చరించారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం...

**- ఫీజు రీయంబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీలు పై స్పష్టత కరువు.**

**- యూనివర్శిటీలు అభివృద్ధికి నిధులు శూన్యం ఎస్.ఎఫ్.ఐ**

**- స్కిల్ యూనివర్సిటీ, ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాలలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ గురుకులాలు ఊసే లేదు.**

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాగర్ హైదరాబాద్ రోడ్ మీద మండల కమిటీ ఆధ్వర్యంలో పత్రాలను దాహనం చేసి,నిరసన**



**.దేవరకొండ మార్చి 21(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి కేంద్రంలో శుక్రవారం రోజున ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని రామావత్ లక్ష్మణ్ నాయక్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57% ఇది గత బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే స్వల్పంగా(0.2%) పెంచిందని ప్రకటించారు. గత బడ్జెట్లో విద్యారంగానికి 21,292 కోట్ల రూపాయలు కేటాయించింది. అది ప్రస్తుతం 23,108 కోట్లు కేటాయించారు.

ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్యయే మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు. చేస్తామని చెప్పినది. కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు. దాని గురించి చర్చే లేదు. యూనివర్సిటీల అభివృద్ధి రాష్ట్రంలో 450 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది.

వీటిలో ఉస్మానియా యూనివర్సిటీకి (100 కోట్లు), మహిళా యూనివర్సిటీ(550 కోట్లు), కాకతీయ (50కోట్లు), డా బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (25 కోట్లు), పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ, తెలంగాణ, మహాత్మగాంధీ, శాతవాహన , పాలమూరు యూనివర్సిటీలకు ( 35 కోట్లు) చొప్పున కేటాయించారు. ఈ నిధులతో యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు.

ప్రజా ప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ ఈ నిధులతో ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది.

రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు.

ఉస్మానియాకు 1000కోట్లు,మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం. 1000 కోట్లు నిధులు నిర్వహణ కోసం, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం మొత్తం ఈ బడ్జెట్లో 450కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది.

రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ, వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్థావన లేదు. పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది.

గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు. ఇప్పటికే రాష్ట్రంలో 662 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. స్వయంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. కానీ వీటి అభివృద్ధి కోసం మాత్రం ఎలాంటి నిధులు ఇవ్వలేదు.

40% డైట్ ఛార్జీలు పెంచామని ఘనంగా చెబుతున్న ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో మాత్రం అసలు ఈ మెనూ అమలు చేయడం లేదని అన్నారు.

ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 8,258 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.57% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు జొన్నలగడ్డ చరణ్,రామావత్ శ్రీరామ్,సాయి రామ్,శరత్, విజయ్,జిల్ల కళ్యాణ్,శివాజీ,ఆరిఫ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ భవానినీ అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

**నాంపల్లి మార్చి 21 (వార్త వేదిక సూర్యా):**
ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకూ అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. శుక్రవారం నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంనీ ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజలకు వైద్య సేవలందిస్తున పీహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ భవాని ని,సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్,ఈ డి డి,ఏ ఎన్ సి తో పాటు అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేయడమే కాకుండా ,

ఏ ఆసుపత్రిలో లేనివిధంగా నాంపల్లి పీహెచ్‌సిలో 7 మంది ఇన్ పేషెంట్లు ఉండడం చూసి జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన ఇన్ పేషెంట్లతో మాట్లాడారు. ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని డాక్టర్ అందర్నీ పరీక్షిస్తున్నారా? అని అడిగారు .డాక్టర్ భవాని మేడం మంచి వైద్య సేవలు అందిస్తున్నారని అందువల్ల తాము నాగర్ కర్నూల్ నుండి ,హైదరాబాద్ నుండి వచ్చామని ఇద్దరు పేషెంట్లు కలెక్టర్ కు తెలిపారు. కాగా శుక్రవారం జిల్లా కలెక్టర్ హెచ్ సి ని సందర్శించే సమయానికే 73 మంది ఓపి పేషెంట్లు వైద్య సేవలు పొందడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని అభినదించారు.డాక్టర్ తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి రోగులు ఆసుపత్రికి వస్తున్నారని? అడిగారు. బాలికల హాస్టల్ కు రెగ్యులర్ గా వెళ్తున్నారా ? అక్కడ సమస్యలు ఏంటని ప్రశ్నించగా? విద్యార్థినిలు చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని డాక్టర్ భవాని సాగర్ జిల్లా కలెక్టర్ తెలుపగా, బాలికలు రక్తహీనతతో బాధపడకుండా వారికి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రి పరిధిలో ఇప్పటివరకు జరిగిన శిశు మరణాల సంఖ్యను అడిగగా గత సంవత్సరం డిసెంబర్ వరకు 6 కేసులు నమోదు కాగా, అనంతరం ఈ మూడు నెలల్లో ఎలాంటి శిశు మరణాలు లేవని డాక్టర్ తెలిపారు.శిశు మరణాలు లేకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకునేలా



అవగాహన కల్పించాలని , రక్తహీనత లేకుండా మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు.

గర్భిణీ స్త్రీలు ఎండకు వెళ్లకుండా తగువిధంగా తాగు నీటితో పాటు, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఆటో క్లేవ్, ఫీటల్ డాప్లర్ ,సర్జికల్ పరికరాలను అమే మంజూరు చేశారు.

అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగది, డైనింగ్ ,తరగతి గదులు, భోజనం అన్నిటిని పరిశీలించారు. వంటగదితోపాటు, డైనింగు, పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ,ప్రత్యేకించి గ్యాస్ స్టవ్ ను రోజు శుభ్రం చేయాలని సూచించారు. 5 వ తరగతి, 10 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలు ప్రత్యేకంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలని, క్రమ పద్ధతిలో లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. అమే వెంట తహసిల్దార్ జి .దేవా సింగ్, ఎంపీడీవో పి వి ఎస్ కె శర్మ, ఎంపీఓ ఝాన్సీ, డాక్టర్ భవాని సాగర్, డాక్టర్ తరుణ్ , CHO ఏక్ నాథం, సూపెర్వోజర్ అంజలి,ఎం ఎల్ హెచ్ పి లు దువ్వ నవీన్,కళ్యాణి,సంతోష, తస్లీమా,దీపిక,ప్రశాంతి,ఏ ఎన్ ఎం లు పార్వతి, లక్ష్మమ్మ,సంతోష, విజయ,లక్ష్మి మహాలక్ష్మి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 24 ఆర్‌డిఓ ఆఫీస్ ముందు ధర్నా

### పట్టణ ప్రాంతాల లో అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కి సంతకాల సేకరణ

**నల్లగొండ టౌన్, మార్చి 21 (వార్తా వేదిక సూర్య ):**
పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం వర్తింప చేయాలని కోరుతూ.. మార్చి 24న ఆర్డీవో కార్యాలయం ముందు జరుగు ధర్నా ను జయప్రదం చేయాలని, పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో చర్లపల్లి, వినాయక నగర్, అంబేద్కర్ నగర్, అర్జాలబావి, ఇండస్ట్రియల్ ఏరియా తదితర ప్రాంతాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల లో అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలో



ఏడు గ్రామపంచాయతీ విలీనం తర్వాత ఉపాధి హామీ పని కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12,000 ఇవ్వడానికి నిర్ణయించి అమలు జరుగుతున్నది కానీ పట్టణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం పునరాలోచన



చేసి పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని కోరుతూ మార్చి 24న ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో పట్టణ పేదలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ అధ్యక్షులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, పట్టణ పేదల సంఘం నాయకులు గౌరీ దేవి మధుసూదన్, మిరియాల శ్రీవాణి, గంజి రాజేష్ ,రాపోలు సరస్వతి, బుచ్చి రాములు, కళావతి, గిరిబాబు, సైదులు, నాగరాజు ,జానకి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీకి తక్షణ నోటిఫికేషన్లు

### ఓయూలో తెలంగాణ జెఎసి ఆందోళన

**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):**
రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మెయిన్ లైబ్రరీ ఎదుట నిర్వహించిన నిరసన అనంతరం జేఏసీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటివరకు 13 ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇంకా విడుదల చేయొద్దని నిరుద్యోగులు కోరుతున్నారని డిప్యూటీ– సీఎం బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంవత్సరానికి రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు . నోటిఫికేషన్లు విడుదల చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చేనెల 1వ తేదీ లోపు నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే వచ్చే నెలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిరుద్యోగులతో భారీ సింహగర్జన నిర్వహించనున్నట్లు– తెలిపారు. అప్పటికి స్పందించకపోతే ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు.

## ప్రజాప్రతినిధులపై కేసులపై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,మార్చి21(వార్త వేదిక సూర్య):**
ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ పురోగతిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శు క్రవారం విచారించింది. మాజీ ఎంపీ హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి విచారణ జరిపింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని హరిరామజోగయ్య గతంలో ఫిర్యాదు చేశారు. తెలంగాణలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని ఏఏజీ కోర్టుకు తెలిపారు.

# 28న ఆలేరు పట్టణంలో ప్రజా సమస్యలను పరిష్కారంకై సిపిఎం పాదయాత్ర

**కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**




**ఆలేరు, మార్చి 21(వార్త వేదిక సూర్య):** శుక్రవారం రోజున సిపిఎం పట్టణ జనరల్ బాడీ సమావేశము స్థానిక ఆర్యవైశ్య భవనంలో వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం గారు మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు పట్టణంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు బీడీ కార్మికుల పెన్షన్లు వృద్ధాప్య, వితంతు ఒంటరి మహిళలు ఎన్నో ఏండ్లుగా పెన్షన్లు అందక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని వందలాది కుటుంబాలు సొంతింటి కలను తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని అదేవిధంగా ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల మౌలిక వసతులు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని పట్టణంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణము ఆలేరు పెద్దవాగు బ్రిడ్జి వెడల్పు చేయడం పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మాణం ఈదుల వాగు రత్నాల వాగులపై హై లెవెల్ బిరుదుల నిర్మాణం కబ్జాలకు గురవుతున్న చెరువులను కాపాడడం ఆలేరుకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం మున్సిపాలిటీకి సొంత భవనం ఏర్పాటు చేయడం కోర్టుకు సొంత భవనము నిర్మాణం కాలనీలలో అస్తవ్యస్తమైన మురుగు కాలువల నిర్వహణ సీసీ రోడ్లు నిర్మాణం ఇతర అనేక సమస్యలతో ఆలేరు పట్టణ ప్రజలు బాధలు దినదిన గండంగా గడుపుతున్నారని వాటిని సాధన కోసం ప్రజలను చైతన్యం చేయడం కోసం సిపిఎం జన చైతన్య పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు పట్టణంలోని ప్రతి ఇంటిని కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం అనంతరం 29న మున్సిపల్ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటమే మార్గమని దానికి ఇంకో మార్గం లేదని ప్రజలు చైతన్యంతో కదిలి సమస్యల పరిష్కారం కోసం జన చైతన్య పాదయాత్రలో సిపిఎం నాయకులతో కలిసి నడవాలని ఈ సందర్భంగా ఆయన ఆలేరు పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇగ్బాల్ మోరిగాడి రమేష్ మోరిగాడి చంద్రశేఖర్ ఘనగాని మల్లేష్ బొప్పిడి యాదగిరి మోరిగాడి అశోక్ రాజేష్ అంజయ్య చెక్క పరశురాములు మురిగాడి లక్ష్మణ్ ఘనగాని రాజు వడ్డెమాను విప్లవ్ కటకం సుదర్శన్ మోరిగాడి స్వరూప ఐలి చంద్రకళ మైలారం కళ్యాణి రచ్చ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనలో విద్యారంగానికి నిధుల కొరత : ఎస్ఎఫ్ఐ

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు**

**ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్**




**చౌటుప్పల్,మార్చి 21(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకపోవడంతో సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యలో జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

విద్య రంగానికి తక్కువ నిధులు కావాలనే రేవంత్ రెడ్డి సర్కారు కేటాయిస్తుందన్నారు. 23 వేల నూట ఎనిమిది కోట్లు రూపాయలు రాష్ట్ర విద్య రంగా అభివృద్ధికి సరిపోవు అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్‌కు సంబంధించింది 8 వేల కోట్ల దాకా పెండింగ్లో ఉన్నాయన్నారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 7.57 % మాత్రమే నిధులు కేటాయించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థలు అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు హాస్టల్స్ గురుకులాలు యూనివర్సిటీలు అభివృద్ధి కావాలంటే 30% నిధులు విద్యారంగానికి కేటాయిస్తేనే అభివృద్ధి చెందుతాయి అన్నారు. రాను రాను విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా ఉంది అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రినీ కేటాయించ లేదు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేసి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూర్ శ్రావణ్ రెడ్డి నాయకులు సాగర్ అజయ్ మల్లేష్ సాయి చందు వరుణ్ తదితరులు పాల్గొన్నారు

# అన్యాంక్రాంతమైతున్న ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడాలి

**సిపిఎం పార్టీ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్**







**చౌటుప్పల్,మార్చి 21(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను పూర్తి చేయాలి. స్టేడియానికి కేటాయించిన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతమవుతున్న కూడా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. సిపిఎం పోరు బాటలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీలోని 13వ వార్డులో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మించడానికి ఎందుకు కాలయాపన జరుగుతుందని ప్రశ్నించారు.

స్టేడియానికి కేటాయించిన భూమి భూమి కబ్జాలకు గురవుతుంది వెంటనే అధికారులు స్పందించి అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న ఇండోర్ స్టేడియంలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి మంజూరైన కూడా నేటికీ పనులు మొదలు పెట్టకపోవడం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని విమర్శించారు తక్షణమే నూతన భవన నిర్మాణం పనులు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా నాయకులు బొడ్డు అంజిరెడ్డి 13వ వార్డు కార్యదర్శి తూర్పునూరు మల్లేశం బత్తుల రమేష్ మల్లేశా నరసింహ కృష్ణ భావనలపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయం..

**- కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్**

**సికింద్రాబాద్, మార్చి 21(వార్త వేదిక సూర్య):** అభివృద్ధి విషయంలో వెనకడుగువేయమని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని నాగయ్యా హొటల్ వద్ద నూతనంగా నిర్మించిన వాటర్ లైన్ పనులకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎఈ ప్రియాంక, పాకసాయి, మల్లేష్, మానస, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా

**కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు..**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**




**నల్లగొండ, మార్చి 21(వార్త వేదిక సూర్య):** రానున్న ఉగాది,రంజాన్ పండుగ సందర్భంగా కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టే వారిపై నిరంతరం సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షిస్తున్నమని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైన సామాజిక మాధ్యమాల్లో వాట్స్ అప్,ఫేస్బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రం, యూ ట్యూబ్,మొదలగు వాటిని వేదికగా చేసుకుని ఇతర కులాల పట్ల ,మతాల పట్ల,వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు,విద్వేష పూరితమైన పోస్ట్ లు,ద్వేష పూరిత ప్రసంగాలు, రెచ్చ గొట్టే విధంగా పోస్ట్ లు,అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో తప్పుడు పోస్టులు పెడితే తగిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాధ్యమా లను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్‌కి తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 21-03-2025, శుక్రవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 27,68,585/-**

**శ్రీ స్వామి వారికి 950 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 47,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,26,300/- |
| కైంకర్యములు | - | 2,100/- |
| సుప్రభాతం. | - | 1,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 96,900/- |
| వ్రతాలు | - | 60,000/- |
| వాహన పూజలు | - | 7,900/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 10,300/- |
| పాతగుట్ట | - | 65,910/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,12,500/- |
| యాదఋషి నిలయం | - | 50,426/- |
| సువర్ణ పుష్పార్చన | - | 41,000/- |
| శివాలయం | - | 13,600/- |
| శాశ్వత పూజలు. | - | 22,500/- |
| పుష్కరిణి | - | 450/- |
| ప్రసాదవిక్రయం | - | 6,90,700/- |
| లాకర్స్ | - | 240/- |
| అన్నదానం | - | 6,09,614/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 5,88,745/- |









# వక్ఫ్ బోర్డు భూములను కాపాడాలి

**ఖబ్జా దారులు, రాజకీయ నాయకుల చేతుల్లో వక్ఫ్ భూములు - నిద్రావస్థలో అధికారులు**

**ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**



**భువనగిరి,మార్చి 21(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర వక్ఫ్ బోర్డు చేతగానితనం వల్ల యదేచ్చగా భువనగిరి జిల్లాలో వందల ఎకరాలు ఆక్రమణ గురవుతున్నాయని వక్ఫ్ భూములను కాపాడే బాధ్యత ప్రభుత్వాన్నిదని, కొంతమంది కబ్జాదారులు, రాజకీయ నాయకుల చేతుల్లో వక్ఫ్ భూములు ఉన్నాయని దీనిని జిల్లా యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. భువనగిరి పట్టణంలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నా జిల్లా అధికారులు చేష్టలుడిగి ఉన్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ గారు జిల్లా వక్ఫ్ భూముల సమస్య పై అఖిలపక్ష సమీక్ష సమావేశం నిర్వహించాలి అని వారు డిమాండ్ చేశారు

# పల్లె రవికుమార్ గౌడ్‌కు పరామర్శ

**చౌటుప్పల్,మార్చి 21(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో కాలు విరగగా, హైదరాబాదులోని వారి నివాసంలో చౌటుప్పల్ మండలానికి చెందిన



ఎండి ఖాదర్ , బోయ రాకేష్ పల్లె రవికుమార్ గౌడ్ గారిని వారి నివాసంలో పరామర్శించి, వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకున్నారు. అతి తొందరలో కోలుకొని మళ్లీ ప్రజా జీవితంలోకి రావాలని ఆ భగవంతున్ని ప్రార్థన చేస్తున్నట్టు వారు తెలిపారు.

# జల సంరక్షణ కార్యక్రమాలు

**హైదరాబాద్,మార్చి 21(వార్త వేదిక సూర్య):** నేడు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు మార్చి 22 నుండి 31




వరకు నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు


# ఐటిఐ కళాశాల కోసం స్థలాన్ని ద తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**చండూర్, మార్చి, 21(వార్త వేదిక సూర్య):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట వద్ద ఐటిఐ కళాశాల నిర్మాణం కోసం గుర్తించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం తనిఖీ చేశారు. 361 సర్వే నెంబర్ లో సుమారు 2 ఎకరాల స్థలంలో ప్రతిపాదిత ఐటిఐ కళాశాలను నిర్మించే నిమిత్తం ప్రభుత్వం స్థలాన్ని గుర్తించాలని ఆదేశించిన మీదట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చండూర్ ఆర్డీవో, తహసిల్దారులు 361 సర్వే నంబర్లో స్థలాన్ని గుర్తించగా, ఆ స్థలాన్ని పరిశీలించి ఐటిఐ కళాశాల ఏర్పాటుకు అనువైన పరిస్థితులను జిల్లా కలెక్టర్



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆర్ డి ఓ తో మాట్లాడుతూ ఐటిఐ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
22, మార్చి 2025


## స్పిరిట్ ముహూర్తం ఖరార్... ఎప్పుడంటే?

'స్పిరిట్' చిత్ర ప్రారంభోత్సవానికి ముహూర్తం కుదిరిందా? స్క్రిప్ట్ సహా అన్ని పనులు పూర్తి చేసి సందీప్ రెడ్డి వంగా సిద్దంగా ఉన్నాడా? అంటే అవుననే తెలుస్తోంది. ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ లాక్ అయిన సంగతి తెలిసిందే. కానీ ఈ సినిమా ఇంత వరకూ పట్టాలెక్కలేదు. ప్రభాస్ రాజా సాబ్,ఫౌజీ షూటింగ్ లో బిజీగా ఉండటంతో స్పిరిట్ ఆలస్యమైంది. అయితే ఇక ఎంత మాత్రం ఈచిత్రం ఆలస్యం కాబోదని తెలుస్తోంది. చిత్ర ప్రారంభోత్సవానికి ముహుర్తం పెట్టేసినట్లు తెలుస్తోంది. ఉగాది సందర్భంగా చిత్రాన్ని ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. స్క్రిప్ట్ పనులు పూర్త వ్వడంతో? లాంచింగ్ విషయంలో డిలే లేకుండా ముందుకెళ్లిపోవాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. కొత్త సినిమాల ప్రారంభోత్సవానికి ఉగాది రోజును గొప్ప పర్వదినంగా భావిస్తారు. భారీ ఎత్తున ఆ రోజు సినిమా ఓపెనింగ్ లు ఏటా జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో స్పిరిట్‌కి కూడా అదే రోజున ముహూర్తం పెట్టినట్లు తెలుస్తోంది. అయితే సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవ్వడానికి మాత్రం మరికొంత సమయం పడుతుందని సమాచారం. ఎందుకంటే ప్రభాస్ రాజాసాబ్‌తో పాటు ఏకకాలంలోనే ఫౌజీ షూటింగ్‌కి కూడా హాజరవుతన్నాడు.

ఆ రెండు సినిమాలు సెట్స్ లో ఉండగా మూడవ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైతే? డేట్లు కేటాయించడం అసాద్యం. అందుకే ఫౌజీ షూటింగ్ ముగింపు దశకు చేరుకున్న సమయంలో స్పిరిట్ కి డేట్లు కేటాయించే అవకాశం ఉంది. రాజాసాబ్ షూటింగ్ ఇప్పటికే క్లైమాక్స్ వచ్చేసింది. కాబట్టి ఆ సినిమా షూటింగ్ కోసం ప్రభాస్ పెద్దగా ఆలోచించాల్సిన పనిలేదు.

## అన్నా... చెల్లిలా

సూపర్‌స్టార్ మహేష్ బాబు కెరీర్ సూపర్ ఫాస్ట్‌గా అదిరిపోయే ట్రాక్ లో వెళుతోంది. సినిమా ప్రాజెక్ట్స్ విషయమై ఎప్పటికప్పుడు తన స్థాయిని పెంచుకుంటూనే ఉన్న మహేష్, ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మక చిత్రంతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఒడిశాలో జరగిన భారీ యాక్షన్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకొని, తదుపరి షెడ్యూల్‌కు సిద్ధమవుతున్నారు. ఈ సినిమా గురించి ఒక్క చిన్న అప్‌డేట్ వచ్చినా, అభిమానుల్లో పండుగ వాతావరణమే. జక్కన్న ఎక్కడా కూడా అప్‌డేట్స్ విషయంలో సస్పెన్స్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కుతుండటంతో, ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రేక్షకులే కాదు, హాలీవుడ్ వర్గాలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. కథ నేరుగా అమెజాన్ అడవుల్లో జరగే అడ్వెంచర్ నేపథ్యంలో సాగనుంది. ఇందులో మహేష్ సాహసయాత్రికుడిగా, ప్రియాంక చోప్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇక మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాతో కీలక పాత్రలో తెలుగు ప్రేక్షకులకు మరోసారి కనెక్ట్ అవుతున్నారు. బడ్జెట్ పరంగా ఈ సినిమా ఇప్పటికే ఇండియన్ సినిమా రికార్డులను బద్దలు కొడుతోంది. ఇక ఈ మధ్యలో విడుదలైన ఓ అడ్వర్‌టైజ్‌మెంట్ వీడియో అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఓ ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ కోసం మహేష్ బాబు తన కుమార్తె సితారతో కలిసి తొలిసారి స్క్రీన్ షేర్ చేశారు. తండ్రి కూతుళ్ల మధ్య ఉన్న క్యూట్ ఏమోషన్ ఆ వీడియోలో స్పష్టంగా కనిపించింది. ట్రెండ్స్ కు సంబంధించిన యాడ్ లో సితార తన నాన్నతో అల్లరిగా క్యూట్ గా హైలెట్ అయ్యింది. ఆయనపై క్యూట్ గా పైచేయి సాధించడం అభిమానులను ఆకట్టుకుంది. మహేష్ స్టైల్, సితార చక్కనైన లుక్స్.. చూసిన ప్రతి ఒక్కరినీ ఫిదా అయ్యేలా చేశాయి. సోషల్ మీడియాలో "తండ్రి కూతుళ్ళలాగా లేరు.. అన్నా, చెల్లెలి తరహాలో ఉన్నారు" అనే కామెంట్ల వర్షం కురుస్తోంది. సితార మాత్రం సోషల్ మీడియాలో తనేంటో నిరూపించుకుంటోంది. యూట్యూబ్‌లో డాన్స్ వీడియోలు, బ్రాండ్ షూట్లు, ఇన్‌స్టాలో రీల్స్ ద్వారా ఇప్పటికే స్టార్డమ్ తెచ్చుకుంది. ఇప్పుడు తన తండ్రితో కలిసి స్క్రీన్‌పై మెరిసిన ఈ అడ్వర్టైజ్‌మెంట్ ఆమెకు మరో మెరుగైన గుర్తింపును తీసుకురానుంది.






## సమంతకు 'హనీ-బన్నీ' అవార్డ్


సమంత నటన గురించి అందరికీ తెలసిందే. ఏ పాత్రనైనా సరే అలవోకగా నటించేస్తది. తెలుగులోనే కాదు, హిందీ, తమిళం వంటి ఇతర భాషల్లోనూ ప్రతిభావంతమైన నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల కాలంలో ఆమె తెలుగులో నటించిన సినిమాలు ఏవీలేవు. అయినప్పటికీ వెబ్ సిరీస్ ల ద్వారా అభిమానులను అలరిస్తూనే ఉంది. అమ్మడి క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదంటే అతిశయోక్తి కాదు. తాజాగా సమంతకు ఓటీటీలో ఉత్తమ నటి అవార్డు లభించింది. 'హనీ-బన్నీ' సిరీస్‌లో అద్భుతమైన నటన కనబరిచినందుకు ఒక ప్రముఖ మీడియా సంస్థ ఆమెను ఈ పురస్కారంతో సత్కరించింది. ఈ అవార్డును అందుకోవడం పట్ల సమంత తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల నడుమ 'హనీ-బన్నీ' సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని సమంత పేర్కొంది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపింది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్‌ల వల్లే తాను 'సిటాడెల్ హనీ-బన్నీ'ని పూర్తి చేయగలిగానని సమంత చెప్పింది.

## 'కన్నప్ప' నుంచి 'మహదేవ శాస్త్రి' గ్లింప్స్

డా. మంచు మోహన్ బాబు పుట్టిన రోజు (మార్చ్ 19) సందర్భంగా 'కన్నప్ప' నుంచి మహాదేవ శాస్త్రిని పరిచయం చేశారు. ఈ మేరకు మేకర్లు ఓ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మహాదేవ శాస్త్రి పాత్ర కోసం మోహన్ బాబు ఎలా మేకోవర్ అయ్యారు? షూటింగ్ ఎలా జరిగింది? ఆ పాత్ర కోసం పడిన కష్టం ఏంటి? అని తెలియజేసేలా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో సుద్దాల అశోక్ తేజ సాహిత్యం, శంకర్ మహదేవన్ గాత్రం, స్టీఫెన్ దేవస్సీ బాణీ అద్భుతంగా ఉంది. మహదేవ శాస్త్రి ఔనత్యాన్ని తెలియజేసేలా ఈ పాట ఉండబోతోందని అర్థం అవుతోంది. మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప సినిమాను ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్లు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అలాగే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.



## మా 'టుక్‌టుక్' ఆడియన్స్‌ను నాన్‌స్టాప్‌గా ఎంటర్‌టైన్‌చేస్తుంది: నిర్మాత రాహుల్ రెడ్డి



ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్ర నిర్మాత రాహుల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. ఆ విశేషాలివి.

**మీ నేపథ్యం?**

ఐటీ మల్టీపుల్ కంపెనీలో పనిచేస్తుండేవాడిని, ఆ తరువాత యానిమేషన్ స్టూడియో స్టార్ట్ చేశాను. ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైన దర్శకుడు సుప్రీత్‌తో కలిసి మొదటగా అలనాటి చిత్రాలు అనే వెబ్‌సిరిస్ చేశాను. నాకు సినిమాలంటే ఇంట్రెస్ట్ కూడా ఉండటంతో థియేటర్‌సినిమా చేయాలని అనుకున్నాను. సుప్రీత్ చెప్పిన ఈ ఫాంటసీ థ్రిల్లర్ నచ్చడంతో 'టుక్‌టుక్ చిత్రాన్ని స్టార్ట్ చేశాను. కంటెంట్ నచ్చడంతో అందరూ కలిసి, నేను యానిమేషన్‌లో కూడా ఉండటంతో.. ఈ పాంటసీ కథతో టుక్‌టుక్ కథను ప్రారంబించాం. దీనినే ఫ్రాంఛైజీ. కంటెట్‌తో పాటు కమర్షియల్ అంశాలు

**టుక్‌టుక్‌పై మీకున్న నమ్మకం ఎలాంటింది?**

కంటెంట్ ఉంటే ప్రేక్షులు ఆదిరిస్తారు అనేది నానమ్మకం, ఏ భాషలోనైనా కొత్తదనం కూడా ఆదరిస్తారు కంటెంట్ నచ్చితేనే కమర్షియల్ హిట్‌లుగా నిలుస్తాయి. ప్రొడ్యూసర్‌గా నా నమ్మకం అదే.

**టుక్‌టుక్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

టుక్ టుక్ అంటో త్రీవీల్డ్ ఆటోను అంటారు. సినిమాలో టుక్ టుక్ ఆటో కీలక పాత్ర పోషించింది. అందుకే ఆ టైటిల్ పెట్టాం.

సినిమాలో ఆర్టిస్ట్‌లను కూడా పాత్రలకు ఎవరి సెట్ అయితే వాళ్లనే తీసుకున్నాం.

**టుక్ టుక్‌లో కీలక పాత్ర పోషించిన రోషన్ నటించిన కోర్టు హిట్ కావడం మీ సినిమాకు ఎంత వరకు ప్లస్ అవుతుంది?**

కోర్టు సినిమా హిట్ అవ్వడం మా సినిమాకు మంచి శు భారంభం. ఈ సినిమాతో కూడా రోషన్‌కు కూడా మంచి పేరు వస్తుంది. తప్పకుండా కోర్టు హిట్ అవ్వడం చాలా ప్లస్ అవుతుంది. మా సినిమాకు కూడా ప్రేక్షకుల్లో మంచి బజ్ వుంది.

**టుక్ టుక్‌లో ప్రధాన అంశాలు ఏమిటి?**

ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, ఫాంటసీ, థ్రిల్లింగ్ అన్ని అంశాలు ఉంటాయి. ప్రేక్షకులను రెండున్నర గంటలు నాన్‌స్టాప్‌గా ఎంటర్‌టైన్ చేస్తుంది.ఎక్కడ కూడా బోర్ కొట్టదు.

**దర్శకుడు సుప్రీత్‌తో ఈ సినిమా చేయడానికి కారణం?**

సుప్రీత్ చెప్పిన కథ బాగా నచ్చింది మా థింకింగ్ కూడా సిమిలర్‌గా ఉంటుంది. మా ఇద్దరి ఆలోచనలు, ఒకేలా ఉంటాయి. అతని మీద చేయగలడు అనే నమ్మకం ఉంది. మా నమ్మకాన్ని నిలబెట్టాడు.



## డిఫరెంట్ క్రైమ్ కామెడీ "తాగితే తందానా"

త్రిగుణ్, సప్తగిరి కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "తాగితే తందానా". ఈ చిత్రాన్ని బీరం సుధాకర రెడ్డి నిర్మిస్తున్నారు. శ్రీనాథ్ బాదినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో సిమ్రాన్ గుప్తా హీరోయిన్.రియా అనే అమ్మాయి ఇంకో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇటీవలే సెన్సార్ నుంచి యూఏ సర్టిఫికెట్ పొందిన "తాగితే తందానా" సినిమా ఏప్రిల్ లో థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

మద్యం సేవించిన ఎవరైనా కామ్‌గా పడుకోవాలని, తాగినప్పుడు బ్రెయిన్ షార్ప్ గా పనిచేస్తుందని అతిగా ఆలోచిస్తే లేనిపోని ఇబ్బందుల్లో పడతారనే విషయాన్ని "తాగితే తందానా" సినిమాలో ఫన్నీగా చూపించామని, అందుకే సినిమాకు డోంట్ డ్రింక్ అండ్ థింక్ అనే ట్యాగ్ లైన్ యాడ్ చేశామని మేకర్స్ చెబుతున్నారు. క్రైమ్ కామెడీ జానర్ లో రూపొందిన ఈ సినిమా టీజర్, ట్రైలర్ త్వరలో రిలీజ్ చేయబోతున్నారు. త్వరలోనే "తాగితే తందానా" సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**